జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8




# చిన్నారి మరో వరల్డ్ రికార్డ్ కొట్టేశాడు

**చెస్ లో నోబెల్... కరాటేలో గిన్నిస్ రికార్డ్స్ సాధించిన సూపర్ కిడ్ గుండా కార్తికేయ**




**మిర్యాలగూడ, జులై 23,( ప్రజాజ్యోతి ):** సాధించాలనే తపన... స్పష్టంగా ఉండే లక్ష్యం...చేసే కృషిలో పట్టుదల ఉంటే ఆకాశమే హద్దుగా ప్రపంచ రికార్డులు నెలకొల్పవచ్చని... దానికి వయసు కొలమానం కాదని నిరూపించాడు..నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 12 ఏళ్ల సూపర్ కిడ్ గుండా కార్తికేయ.

**మిగతా 6లో...**



# మారనున్న పల్లె రోడ్లు

**నల్గొండ,జూలై 23 :** గ్రామీణ ప్రాంత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. నిధుల కొరతతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రహదారుల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.350.50కోట్ల నిధులు కేటాయించడంతో గ్రామీణప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హ్యామ్(హైబ్రిడ్ యాన్యూటీ మోడల్) కింద రహదారులను నిర్మించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)తో సరికొత్త విధానం ద్వారా పల్లెల్లోని రోడ్ల రూపురేఖలు మారనున్నాయి. దీంతో అంతర్గత రోడ్లను ఆధునీకరించి జిల్లాకేంద్రానికి అనుసంధానం చేస్తున్నారు. దీనివల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు రహదారి కష్టాలు తీరనున్నాయి.



4 లో..

# నన్ను చంపాలనే కుట్రతోనే దాడి చేశారు

- అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి- రెవెన్యూ సదస్సు వద్ద ఉద్రిక్తత..

చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు

## రాహుల్‌గాంధీ అరెస్టుకు నిరసనగా

# కాంగ్రెస్ నాయకుల ధర్నా

- చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో
- మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నాయకులు

4 లో..



## మహిళా అభ్యున్నతి కోసం పోరాడిన పద్మవిభూషణ్ కెప్టెన్ లక్ష్మీ సెహగల్

**మిర్యాలగూడ,జూలై23,( ప్రజాజ్యోతి ):**



మహిళ అభ్యున్నతి, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధురాలు, మహోన్నత వీరనారి కెప్టెన్ లక్ష్మీ సెహగల్ అని అన్నారు 5వ జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన. లక్ష్మీ సెహగల్ 14వ, వర్ధంతి మిర్యాలగూడ పట్టణం చైతన్య నగర్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదూరు గోవర్ధన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడడమే కాకుండా సమాజంలో మహిళల సాధికారిత కోసం పోరాడిన వీరవనిత కెప్టెన్ లక్ష్మీ సెహగల్ అన్నారు. రాష్ట్రపతిగా ఉమ్మడి వామపక్షాల అభ్యర్థిగా ఆమె పోటీ చేశారన్నారు . ఆమె వైద్యురాలుగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ వేలాది ప్రాణాలను కాపాడారు స్వాతంత్ర సమర యోధురాలు లక్ష్మీ సెహగల్ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిందన్నారు . మహిళా సాధికారికతకు ప్రతి ఒక్కరు ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఘన నివాళని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పల్లె నిర్మల, మేక బుజ్జమ్మ, గగ్గెల యాదమ్మ, పచ్చ హర్షిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎన్ సి ఎం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

**హాలియా,జూలై23(ప్రజా జ్యోతి):**



కొత్తపల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ఎన్సీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టైలు,బెల్టులు,ఐడీ కార్డులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులందరికీ ఫౌండేషన్ సభ్యులు తిథి భోజనం సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్సీఎం ఫౌండేషన్ ప్రతినిధి నల్లగొండ సుధాకర్ మాట్లాడుతూఅపాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రశంసించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భవిష్యత్తులో సమాజ సేవకు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి తమ ఫౌండేషన్ఎల్లవేళలాఅండగాఉంటుందనిహామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ రమావత్ రామచంద్రయ్య, హెచ్ఎంలు సైదులు దాస వెంకన్న,లోక్యానాథ్,గ్రామ సర్పంచ్ బ్రహ్మారెడ్డి,ఉపసర్పంచ్ గోవర్ధన్,ఫౌండేషన్సభ్యులురాంబాబు,రవి,శ్రీను,ఉపాధ్యాయులు,గ్రామ స్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో ఆన్లైన్ చేసుకోవాలి

**నూతనకల్ ..జూలై 23 (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ



కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న ఎన్రోల్మెంట్ ఫారం లను ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు బిఎల్ఓ లను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ 166, 168, 170 లను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఏ ఎస్ డి డి (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్) జాబితాను క్షుణ్ణంగా సిద్ధం చేసి సంబంధిత వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే పరిశీలన పూర్తయిన పోలింగ్ స్టేషనులకు సంబంధించిన అన్ని ఎన్రోల్మెంట్ ఫారములను వెంటనే సమర్పించి ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు,ఎన్యుమరేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో కాంగ్రెస్ ఆందోళన మోదీ దిష్టిబొమ్మ దహనంతో నిరసన

**భూదాన్ పోచంపల్లి, జూలై 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. రాహుల్ గాంధీపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. దేశంలో ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేసే రాజకీయాలను ప్రజలు సహించరని, ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, జిల్లా సీనియర్ నాయకులు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, వంగూరి పాండు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాసుల అంజయ్య గౌడ్, యూత్



కాంగ్రెస్ అధ్యక్షుడు గ్యార సందీప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, మండల సర్పంచులు మచ్చ శ్రీనివాస్, మోటే బాలకృష్ణ, బొక్క మల్లారెడ్డి, మునుకుంట్ల నరేష్ గౌడ్, ఇటమోని గీత మహేష్, గోరుగంటి సువర్ణ రవీందర్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మక్తాల రమేష్ గౌడ్, తోట శ్రీనివాస్, పడాలా సతీష్ చారి, కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, ఉప సర్పంచులు చిలకల సంతోష్ యాదవ్, దాసరి నరసింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల జన్మదినం పోచంపల్లిలో కాంగ్రెస్ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూలై 23 (ప్రజాజ్యోతి):** మండలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, నాయకులు పాక మల్లేష్ యాదవ్, రాఘవరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాసుల అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెగూరి ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు సింగం లింగస్వామి, గుడిసె నాగభూషణం, మండల నరసింహ, గుండ్ల మహేష్,



వారాల రామచంద్రరెడ్డి, నల్ల నాగేష్, నోముల బసవరెడ్డి, యూత్ నాయకులు కుక్క కుమార్, అరుణ్, రావుల అనిల్, జినుకల జయసూర్య, చేరాల మహేందర్, గంగాదేవి మహేష్, చిలుకల శివ, బొక్క రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**చండూరు, జూలై,23(ప్రజా జ్యోతి):** ఏఐసిసి, పిసిసి, డీసిసి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు మేరకు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ధర్నా మరియు రాస్తారోకో నిర్వహించాయి. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ… కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ప్రతిష్టాత్మక నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయిందని, ఈ స్కామ్ వల్ల సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా లక్షలాది మంది భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడటం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, న్యాయం కోసం గళమెత్తిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని, ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని మండిపడ్డారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి సంపూర్ణ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి , మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న, బూషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ మండల మరియు పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యుఐ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలే మేలు



**చింతలపాలెం, జూలై 23 (ప్రజా జ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమున్న వరి, మిరప పంటల సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి. శశాంక్ సూచించారు. గురువారం దొండపాడు, బుగ్గమాదారం, కిష్టాపురం గ్రామాల్లో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మండలంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 100 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. ఈ పరిస్థితుల్లో అధిక విస్తీర్ణంలో వరి, మిరప పంటలు సాగు చేస్తే నీటి కొరత కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు కంది, నువ్వులు, ఆయిల్ పామ్ వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. జూలై 31లోపు పీఆర్‌జీ--716, డబ్ల్యూఆర్‌జీ--255 స్వల్పకాలిక కంది రకాల విత్తనాలు విత్తాలని, ఆగస్టు 7లోపు నువ్వుల విత్తనాలవిత్తకంపూర్తి చేయాలని రైతులకు సూచించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి పొదుపు పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకుని మెరుగైన ఆదాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జె. దుర్గ భవాని, పీ. భవన్, గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసన



**రామన్నపేట, జులై 23(ప్రజా జ్యోతి):** నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ రామన్నపేట పట్టణ జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పున్న జగన్మోహన్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు.ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కందిమల్ల గోపాల్ రెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి, వెలగపూడి జనని,నాయకులు గంపల రామచంద్రారెడ్డి,పూస బాలకిషన్, బత్తుల కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ మోటిరమేష్, వనంచంద్రశేఖర్,సాల్వేర్ అశోక్, నాసర్, గుత్త నర్సిరెడ్డి, జల్ల వెంకటేష్,పైళ్ల వెంకటరెడ్డి, పూస బాల నరసింహ, మాడూరు జ్యోతి, ఎండి నాసర్,మహమ్మద్ అక్రమ్, శంబాల వెంకటేష్, కేశవ్ దాస్ వెంకటేష్, కోట సుధాకర్, బైరగోని శోభ, కొమ్ము శేఖర్, గొరిగే శేఖర్, ఎండి అంజాద్, కొండ శేఖర్ గౌడ్, లెంకల ప్రవీణ్, లవణం సాయి,నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఐలు సభ్యత్వ నమోదు

### -జంతర్ మంతర్‌లో విద్యార్థులు, యువతపై పోలీసుల దమనకాండను ఖండించిన ఐలు



**మిర్యాలగూడ, జూలై 23, ( ప్రజాజ్యోతి ):** ఆల్ ఇండియాలాయర్స్ యూనియన్ (ఐలు) సభ్యత్వం నమోదులో భాగంగామిర్యాలగూడకోర్టు సముదాయం లో పలువురు న్యాయవాదులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతర్ మంతర్‌లో శాంతి యుతంగా నిరసన తెలుపుతూ పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్తున్న నిరాయుధ విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు జరిపిన అమానుష లాఠీచార్జీ, అక్రమ నిర్బంధాలు, దౌర్జన్యాలను ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యవిలువలకు విరుద్ధమన్నారు.రజ్యాంగం లోని 19, 21 అధికరణలు కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, శాంతియుత సమావే శాల హక్కు, నిరసన తెలిపే హక్కులను ప్రభుత్వం, పోలీసులు గౌరవించాలని ఐలు డిమాండ్ చేసింది. పోలీసుల అమానుష వైఖరి ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా పేర్కొంది.శాంతియుత నిరసనకారులపై నమోదు చేసిన తప్పుడు క్రిమినల్ కేసులన్నింటినీవెంటనేఉపసంహరించుకోవాలని,అధికబలప్రయోగానికి బాధ్యులైన అధికారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐలు డిమాండ్ చేసింది.రాజ్యాంగ పరిరక్షణ, పౌర హక్కుల రక్షణ, చట్ట పరిపాలనను కాపాడడంన్యాయవాదుల బాధ్యత అన్నారు. విద్యార్థుల న్యాయమైన ఉద్యమానికి ఐలు తన పూర్తి సంఘీభావాన్నిప్రకటించింది.సంబంధితఅధికారులుసంయమనం , పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలుతీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు ఇబ్రహీం, కోర్టు కమిటీ అధ్యక్షుడు పరమేష్, కందిమల్ల వెంకట్రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జె. ఎల్లయ్య, కొంక వెంకన్న, కళ్యాణ్, కరుణాకర్, ఉంగరాల నాగరాజు, సుమేర అస్మా, కొంక నిర్మల, గంగాభవాని, మైనం మహేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రామన్నపేట జూలై 23 ప్రజా జ్యోతిః** రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనంలో ఘనంగా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు జరుపుకోవడం జరిగింది.ఏ ఐ సి సి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ జన్మదిన శుభాకాంక్షలు చెప్పినారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్ డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి, పూస బాలకిషన్ , కొమ్మాయగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఎన్నారం సర్పంచ్ ఎలుగాపురి జనని నర్సింగ్ రావు బా చెప్పుల సర్పంచ్ మా దేవి భూపాల్, రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్ బత్తుల కృష్ణ గౌడ్ ,వనం చంద్రశేఖర్, సాల్వేర్ అశోక్ మొహమ్మద్ నాసర్ గుత్త నర్సిరెడ్డి వెంకటేశం, పైళ్ల వెంకటరెడ్డి, పూస నరసింహ ,మాడుగుల జ్యోతి భైరబోయిన శోభ ,అయ్యాడపు కవిత , కేశవ్ దాస్ వెంకటేశం , మహమ్మద్ అక్రమ్, గొరిగే శేఖర్ ఎండి అంజాద్ ,కొమ్ము శేఖర్ ,స్వామి సైదాచారి ,బండ అంజిరెడ్డి , కోట సుధాకర్, శంబాల వెంకన్న పిట్టవెంకట్ రెడ్డి, గంపల రామచంద్రారెడ్డి ,కొండ శేఖర్ గౌడ్ ,వెంకన్న బత్తుల నవీన్ గురజాల మహేష్ రెడ్డి ,ఎండి బషీర్ దౌల గొలుసుల ప్రసాద్ ఎండి మన్సూర్ అలీ మహమ్మద్ రిజ్వాన్ లవణం సాయి, లెంకల ప్రవీణ్ , మిర్జా ఈనయ తుల్లా బేగ్ మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్ పై మోతెలో కాంగ్రెస్ ఆందోళన...మోదీ దిష్టి బొమ్మ దహనం



**మోతె జూలై 23( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని నిరసిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రం లో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వీరన్న ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.అనంతరం ధర్నాను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కుప్పరాజు సతీష్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి లు మాట్లాడుతూ.... నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల తో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వం కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లిఖిజీ పై విచారణ చేపట్టి ప్రధాన మంత్రి క్షమాపణ చెప్పాలని విద్యార్థుల కు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లొ మాజీ జడ్పిటిసి పందిళ్లపల్లి పుల్లారావు,బొడ్డు నర్సయ్య, గడ్డం రామిరెడ్డి, దోస పాటిచిరంజీవి,గురిజాలవెంకన్న,వీరాబాబు,సోమయ్య,గురువయ్య అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**హుజూర్ నగర్, జూలై 23:(ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించాలని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శివరామ ప్రసాద్ ఆదేశాలు జారీ చేసినట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీపతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

## రాహుల్‌గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ నాయకుల ధర్నా

**- చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో**

**- మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నాయకులు**

**చౌటుప్పల్ ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ, నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే రాజీనామా చేయాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్--వలిగొండ రహదారిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అసలు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి-65 పై రాస్తారోకో చేపట్టి 'మోదీ డౌన్ డౌన్', 'దేశ్‌కో బచావో' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావని రమేష్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ గోశిక వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు, ప్రతిపక్ష నాయకుల పట్ల అణచివేత ధోరణి వీడాలని హితవు పలికారు. ప్రధాని మోదీ దేశ ప్రజలకు, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ



చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నన్ను చంపాలనే కుట్రతోనే దాడి చేశారు

**- అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి- రెవెన్యూ సదస్సు వద్ద ఉద్రిక్తత.. చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు**








**చౌటుప్పల్,జులై 23 ( ప్రజా జ్యోతి ):** "రెవెన్యూ సదస్సులో సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై కొందరు దాడి చేస్తుండగా నా ఫోన్‌లో వీడియో తీస్తున్నాననే కక్షతో అర్ద మాధవరెడ్డి మరికొందరితో కలిసి నన్ను చంపాలనే కుట్రతో భౌతిక దాడికి దిగారు" అని అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటన వివరాలను వెల్లడించారు. అల్లాపురం రెవిన్యూ సదస్సు జరుగుతున్న ప్రాంగణంలో సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై కొందరు దాడికి యత్నించగా, ఆ వాస్తవాలను చిత్రీకరించేందుకు తాను వీడియో తీశానని తెలిపారు. అది గమనించిన ప్రత్యర్థులు ఒక్కసారిగా తనపైకి దూసుకొచ్చి, తీవ్ర పదజాలంతో దూషిస్తూ కిందపడేసి కొట్టారని, ఈ దాడిలో తనకు గాయాలయ్యాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలోనే తనపై దౌర్జన్యానికి పాల్పడిన అర్ద మాధవరెడ్డి తో సహా బాధ్యులందరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

## గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణపై ఎంపీడీవో సూచనలు

**నకిరేకల్. జూలై 23.ప్రజా జ్యోతి :** నకిరేకల్ మండలం చందుపట్ల, ముదినేగూడెం గ్రామ పంచాయతీలను సందర్శించిన ఎంపీడీవోచందుపట్ల, ముదినేగూడెం గ్రామ పంచాయతీలను ఎంపీడీవో సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా, ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి పలు విలువైన సూచనలు



చేశారు. అనంతరం వీఓ భవనం, ఇందిరమ్మ భవనం, కంపోస్ట్ షెడ్, నర్సరీ, హట్ డ్వెల్లర్స్, ఎంపీఎస్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అలాగే గ్రామస్తులకు ఇంటి ఆవరణలో నాటుకునేందుకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజన్య, హెడ్‌మాస్టర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంత స్వర్ణగిరి పట్టాభి రామాలయం లో ఘనంగా మాస సీతారాముల కళ్యాణం

**నార్కట్ పల్లి, జులై 23 ( ప్రజా జ్యోతి):** మాండ్ర కక్కిరేణి శివార్లలో నెలవై ఉన్న శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి మాసకళ్యాణం అలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి బాగ్యమ్మ ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి మణికంఠ చార్యులు పౌరోహితులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో మందుగా గణపతి పూజ పుణ్యాహవాచనము నవగ్రహ విగ్రహాలకు



మూలమూర్తులకు పంచామృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలు స్వామి వారికి పాదాలు కడగడం స్వామి వారికి అమ్మారికి జీలకర బెల్లం తలంబ్రాలు కళ్యాణ తంతు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహాత్మ గాంధీ గుడి పంతులు చోల్లేటి పవన్ కుమారాచార్యులు,మూసోజు నవీన్ శర్మ, కొత్తపేట నరసింహచార్యులు,యాట వెంకన్న, లింగయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిల్పకుంట్ల వాసికి సినారె సాహితీ పురస్కారం



**నూతనకల్.. జులై 23 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కవి, సినీ దర్శకుడు నామాల రవీంద్రసూరికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సినారె) స్మారక సాహితీ పురస్కారం ప్రకటించారు. మహాకవి సినారె 95వ జయంతిని పురస్కరించుకొని సినారె కళాపీఠం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆగస్టు 2న హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.. సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు అవార్డును అందించనున్నారు.. ఈ సందర్భంగా రవీంద్ర సూరి మాట్లాడుతూ.. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి తనను ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు, సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములుకు కృతజ్ఞతలు తెలిపారు.. చిల్పకుంట్ల వాసికి అవార్డు రావడం పట్ల గ్రామస్తుల అభినందనలు వెల్లువెత్తాయి..

## ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**నూతనకల్.. జూలై 23 (ప్రజా జ్యోతి):** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,బంటు క్రాంతి,చురకంటి చంద్రారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి,గోరుగంటి రామకిషన్ రావు,పగిళ్ల అశోక్ రెడ్డి,బంటు బద్రి,కొరివి గంగయ్య యాదవ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్,మూడ్ మోహన్ నాయక్, బొల్లెపల్లి సాయికుమార్,బొల్లెద్దు నాగయ్య,గొడిశాల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నపాక శ్రీనివాస్ ఆశీర్వాదం



**రామన్నపేట, జులై 23( ప్రజా జ్యోతి):** మండలంలోని ఇంద్రపాల నగర గ్రామానికి చెందిన 8వవార్డ్ సభ్యులు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు కుమారుడు సాయి కుమార్ కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నపాక శ్రీనివాస్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్, నాయకులు సింగన బోయిన గణేష్ మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తుంగతుర్తి, జూలై 23,(ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి, ఆయన దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వక్తలు మాట్లాడుతూ... ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్‌లో ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, నల్లగొండ పార్లమెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరుతడి పంటల సాగు పై దృష్టి సారించాలి

### - సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, జూలై 23, ప్రజా జ్యోతి:**
ఎల్ నినో ప్రభావం వలన రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఆరు తడి పంటల సాగుపై ఏఈఓ వెంకటరెడ్డి అధ్యక్షతన రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు రాకపోవడం వలన ప్రభుత్వ సూచనలు పాటిస్తూ రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పందిరి వెంకటరెడ్డి, కాసాలి శివ, పాతకోట్ల రాము, నరసింహారెడ్డి, నాగ శేషు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కొరకు అందరం పని చేద్దాం

### -యస్ ఐ.తేజస్విని



**నడిగూడెం, జులై 23, ప్రజా జ్యోతి:**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కొరకు అందరం కలిసి పని చేద్దామని యస్ ఐ తేజస్విని కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని, తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకొనుటకు ఇష్టంతో చదువుకోవాలని, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు మొదటిసారి విచ్చేసిన ఎస్ఐ తేజస్విని ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఘు శ్రీదేవి,ఉపాధ్యాయులు మేరాజుద్దీన్,కత్తి వెంకటేశ్వర్లు,ఎండి మౌలానా,వేపూరి పర్వతాలు, నవీన్,కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఎండీ అతహర్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భువనగిరి,జులై 23(ప్రజాజ్యోతి):**
భువనగిరి పార్లమెంట్ సభ్యులు,చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను,పట్టణం లోని ప్రిన్స్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అతహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం పేద ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతు పేద ప్రజల పక్షపాతిఎల్లప్పుడూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచు కునే ప్రజా నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అని అన్నారు. ఇటువంటి ప్రజానాయకుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరుస పరామర్శలు.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్



**తుంగతుర్తి, జూలై 23,(ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ గురువారం తుంగతుర్తి మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మొదటగా అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కుంచాల కౌసల్య ఇటీవల మృతిచెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలో రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్, సామాజిక ఉద్యమకారుడు బొంకూరి బిక్షం మృతిచెందిన నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రిటైర్డ్ ఏఎస్ఐ మల్లెపాక లక్ష్మయ్య కుమారుడు మల్లెపాక రాము ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇదే సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు బొంకూరి శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, తునికి సాయిలు గౌడ్, పులుసు యాదగిరి గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, యాకు నాయక్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

### -నీట్ లీకేజిలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి -ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ శా రాజీనామా చేయాలి -ఎస్సీ సెల్ యాదాద్రి జిల్లా చైర్మన్ కాకునూరి మహేందర్




**భువనగిరి,జులై 23(ప్రజాజ్యోతి):**
రాహుల్ గాంధీ గారి అరెస్టు అప్రజాస్వామికం ఎస్సి సెల్ జిల్లా,చైర్మన్ కాకునూరి మహేందర్ ప్రజాస్వామ్య బద్దంగా,నిరసన తెలుపు తున్న రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా ఎస్సి సెల్,ఆధ్వర్యంలో పట్టణం లోని స్థానిక గాంధీపార్కు యందు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ కాకునూరి మహేందర్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నా పత్రం,లీకేజి విషయంలో నైతిక,భాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన రాజీనామా చేయాలనీ నిరసన తెలుపుతున్న విద్యార్థులను పాశవికంగా కొట్టడాన్ని నిరసిస్తూ వారి నిరసనకు,సంఘీభావం తెలిపిన లోక్ సభ ప్రతిపక్ష నేత,రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం అప్రజా స్వామి కమని,బిజెపి ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వానికి,రోజులు దగ్గర పడ్డాయని కుల మతం ముసుగులో బీజేపీ ఆర్ ఎస్ ఎస్ ని పెంచి పోషిస్తుందని ఇక వారి ఆటలు సాగవని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర,కార్యదర్శి నాగారం శంకర్,కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్,పోలిశెట్టి అనిల్ బొంతల నర్సింహా నాయకులు జాలిగం,శివ బట్టు సందీప్ కొత్త జానీ,శివ,నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందే

## - హాలియాలో మోదీ సర్కార్ దిష్టిబొమ్మ దహనం



హాలియా,జులై23(ప్రజా జ్యోతి): నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం ఎంతోమంది విద్యార్థుల జీవితాలను నాశనం చేసిందని అందుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. టిపిసిసి పిలుపుమేరకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మోదీ ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ పై నిరసన వ్యక్తం చేస్తూ ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన ర్యాలీకి మద్దతుగా పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొనడంతో రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. జంతర్ మంతర్ లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువత విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేయడం అమానుషమన్నారు. తక్షణమే నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ,కుందూరు వెంకటరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,డిసిసి కార్యదర్శులు పొదిల కృష్ణ,నందికొండ రామేశ్వరి కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు మజాహర్ మొహినుద్దీన్ చిట్టిప్రోలు కరుణాసాగర్ ఎడవల్లి రంజిత్ కుకడాల ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి షేక్ అన్వరుద్దీన్,కరెడ్ల నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారి మరో వరల్డ్ రికార్డ్ కొట్టేశాడు

## చెస్ లో నోబెల్... కరాటేలో గిన్నిస్ రికార్డ్స్ సాధించిన సూపర్ కిడ్ గుండా కార్తికేయ







మిర్యాలగూడ, జులై 23,( ప్రజాజ్యోతి ): సాధించాలనే తపన... స్పష్టంగా ఉండే లక్ష్యం...చేసే కృషిలో పట్టుదల ఉంటే ఆకాశమే హద్దుగా ప్రపంచ రికార్డులు నెలకొల్పవచ్చని... దానికి వయసు కొలమానం కాదని నిరూపించాడు..నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 12 ఏళ్ల సూపర్ కిడ్ గుండా కార్తికేయ.గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన చారిత్రాత్మక మార్షల్ ఆర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్' సాధించాడు.గత ఏప్రిల్ 26న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ,జె.ఆర్. ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీల ఆధ్వర్యంలో అతిపెద్ద కరాటే ప్రదర్శన ఘనంగా జరిగింది.ఒకే ప్రాంగణంలో ఏకంగా 1,122 మంది క్రీడాకారులు ప్రదర్శించిన పంచ్‌లు, కిక్స్ 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్'ను కైవసం చేసుకున్నాయి.ఈ హిస్టారిక్ ఈవెంట్‌లో మిర్యాలగూడ సంస్కృతి స్కూల్ 7వ, తరగతి విద్యార్థి, మహా న్యూస్ రిపోర్టర్ గుండా



మహేష్, చంద్రకళ దంపతుల కుమారుడైన గుండా కార్తికేయ ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. తన 5వ, ఏట నుంచే కరాటే కోచ్ రామకృష్ణ మాస్టర్ పర్యవేక్షణలో కఠోర సాధన చేస్తూ, శ్రమను ఆయుధంగా మలచుకుని ఈ గిన్నిస్ రికార్డ్‌లో భాగస్వామి అయ్యాడు.కేవలం మార్షల్ ఆర్ట్స్ కాకుండా గతంలోనే 180 చెస్ బోర్డుల ప్రాబ్లమ్స్‌ను కేవలం 9.41 నిమిషాల్లో సాల్వ్ చేసి 'నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్' కొట్టాడు కార్తికేయ. మైండ్ పవర్‌తో చెస్,ఫిజికల్ ఫిట్‌నెస్‌తో కరాటే రెండింట్లోనూ అంతర్జాతీయ రికార్డులతో మిర్యాలగూడ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాడు చిన్నారి కార్తికేయ. తండ్రి నుంచి అలవడిన కష్టపడే తత్వం, క్రమశిక్షణ కార్తికేయను సూపర్ కిడ్ గా మార్చి ప్రపంచ రికార్డులు సాధించేలా చేసింది. పట్టుదల ఉంటే ఎంతటి రికార్డునైనా సొంతం చేసుకోవచ్చని నిరూపించిన 12 ఏళ్ల కార్తికేయ, మాస్టర్ రామకృష్ణ పై ఇప్పుడు ప్రశంసల వర్షం కురుస్తోంది. ముందు ముందు మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.



# పేరబోయినగూడెం ఇసుక రీచ్‌లో హద్దుల ఏర్పాటు

**రెండు రీచ్‌ల వివాదానికి చెక్**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సర్వే నిర్వహణజాజిరెడ్డిగూడెం**

**- నాగారం రీచ్‌ల మధ్య సరిహద్దుల నిర్ధారణ**

**సర్వే నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్న అధికారులు**



నాగారం జూలై 23 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం ఇసుక రీచ్‌లో గురువారం మైనింగ్ ఏడి రఘుబాబు ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం, నాగారం మండలాలకు చెందిన ఇసుక రీచ్‌ల మధ్య హద్దులను అధికారికంగా ఏర్పాటు చేశారు.ఇటీవల రెండు రీచ్‌ల మధ్య బాట, సరిహద్దుల విషయంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. రెండు మండలాల సర్వేయర్లు, సంబంధిత అధికారుల సమక్షంలో హద్దులను గుర్తించి స్పష్టంగా నిర్ధారించారు.ఈ సందర్భంగా మైనింగ్ ఏడి రఘుబాబు మాట్లాడుతూ, నిర్వహించిన సర్వేకు సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. హద్దుల నిర్ధారణతో భవిష్యత్తులో వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్ర ప్రసాద్, శ్రీకాంత్, మైనింగ్ అసిస్టెంట్ జియాలజిస్ట్ విజయ రామరాజు, జీపీఓ వెంకన్న, సర్వేయర్లు, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థి సంఘాల బంద్‌కు సీపీయూఎస్ఐ సంపూర్ణ మద్దతు

## - నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

తుంగతుర్తి, జులై 23,(ప్రజా జ్యోతి): నేడు జరగనున్న విద్యార్థి సంఘాల బంద్‌కు సీపీయూఎస్ఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి (దబశ్రవి) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న ఓ ప్రకటన విడుదల చేశారు.ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని పార్టీ తీవ్రంగా ఖండించింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అణిచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.నీట్ పేపర్ లీకేజీ వంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రేపు నిర్వహించనున్న విద్యార్థి సంఘాల బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యలపై స్పందించే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని, దళిత--బహుజన రాజ్యాధికారమే సమాజంలోని అనేక సమస్యలకు పరిష్కారమని దైద వెంకన్న అభిప్రాయపడ్డారు. దళిత,బహుజన శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## మారనున్న పల్లె... (మొదటిపేజీ తరువాయి)

నిధుల కొరతతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రహదారుల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.350.50కోట్ల నిధులు కేటాయించడంతో గ్రామీణప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హ్యామ్(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) కింద రహదారులను నిర్మించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)తో సరికొత్త విధానం ద్వారా పల్లెల్లోని రోడ్ల రూపురేఖలు మారనున్నాయి. దీంతో అంతర్గత రోడ్లను ఆధునీకరించి జిల్లాకేంద్రానికి అనుసంధానం చేస్తున్నారు. దీనివల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు రహదారి కష్టాలు తీరనున్నాయి.